సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
మంగళవారం, జూన్ 18, 2024
డిజిటల్



## కిషన్ రెడ్డికి కీలక బాధ్యతలు

**జమ్ముకాశ్మీర్ ఇన్ చార్జ్ గా బాధ్యతలు**

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్:**
కేంద్ర గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గంగాపురం కిషన్ రెడ్డికి బీజేపీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. త్వరలో జరగనున్న నాలుగు రాష్ట్రాలకు పార్టీ ఇన్ చార్జీలను బీజేపీ ప్రకటించింది. జమ్ముకాశ్మీర్ ఇన్ చార్జ్ గా కిషన్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చారు.

# హామీలకు కట్టుబడి ఉన్నాం

- బీఆర్ఎస్ వదిలిన అస్తవ్యవస్థ ఆర్థిక వ్యవస్థను సెట్ చేస్తున్నాం
- చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే హరీష్ పరిస్థితి అర్థమవుతోంది
- హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి శ్రీధరబాబు కౌంటర్

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ, మాటకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర బాబు అన్నారు. గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ వదిలిన అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను సెట్ చేస్తున్నామని ఆయన చెప్పారు. పింఛన్లు, ఉద్యోగాల విషయంలో ఏపీ సీఎం చంద్రబాబును చూసి రేవంత్ రెడ్డి సర్కార్ నేర్చుకోవాలని మాజీమంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా మంత్రి శ్రీధర బాబు మాట్లాడారు. చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే మాజీమంత్రి



హరీష్ రావు పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని అన్నారు. తెలంగాణలో 12 ఏళ్ళ తర్వాత గ్రూప్ –1 పరీక్షను తమ ప్రభుత్వమే నిర్వహించిందని శ్రీధర బాబు చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేస్తామన్నారు. రేవంత్ సర్కార్ మూడు నెలలు పరిపాలన చేయగానే ఎలక్షన్ కోడ్ వచ్చిందన్నారు. ఇప్పుడే కోడ్ ముగిసింది కాబట్టి ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని అన్నారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ రావుకు లేదని ఆయన మండిపడ్డారు. వాళ్ల హయాంలో గుర్రాలతో ఆశ వర్కర్స్ ను తొక్కించారని ఆయన ఆరోపించారు. పెద్దపల్లి లో జరిగిన ఘటన పై విచారణ జరుగుతుందని అన్నారు. ఆ ఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. శాంతి భద్రత విషయం లో రేవంత్ సర్కార్ సీరియస్ గా పని చేస్తోందన్నారు. మెదక్ జిల్లాలో జరిగిన మతఘర్షణ ల విషయం లో సీరియస్ గా ఉన్నామని, దీని వెనక ఎవరి హస్తం ఉన్న ఉక్కు పాదం తో అణిచివేస్తామని మంత్రి శ్రీధర బాబు చెప్పారు.



2 లో..

## ఖైరతాబాద్ గణపతి 70 అడుగులు

- ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకున్న ఖైరతాబాద్ గణేష్
- కర్ర పూజ చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్



## భక్తిశ్రద్ధలతో బక్రీద్

3 లో..

- రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- హిందూ ముస్లింల అలాయ్ బలాయ్
- వెల్లివిరిసిన మతసామరస్యం
- ఈద్గాల వద్ద ఏర్పాట్లు చేసిన అధికారులు



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342

## ఖైరతాబాద్ గణపతి ఎత్తు 70 అడుగులు

**ఈ ఏడాదితో 70 ఏళ్లు పూర్తి చేసుకున్న ఖైరతాబాద్ గణేష్**

**కర్ర పూజ చేసిన ఎమ్మెల్యే దానం నాగేందర్**

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఖైరతాబాద్ లో ఈసారి 70 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. సోమవారం కర్రపూజ పూర్తయిన అనంతరం ఎమ్మెల్యే దానం మీడియాతో మాట్లాడుతూ ఖైరతాబాద్ లో పర్యావరణహిత విగ్రహం ఏర్పాటు చేస్తామని అన్నారు. సంప్రదాయం ప్రకారం కర్రపూజ చేసి విగ్రహం ఏర్పాటు ప్రారంభించామన్నారు. ఈసారి మహాగణపతి విగ్రహం 70 అడుగులు పెట్టటం వెనుక ప్రత్యేక ఉందన్నారు. ఖైరతాబాద్ లో మహా గణపతిని 1954లో తొలిసారిగా ప్రతిష్ఠించారని, ఈ ఏడాదితో ఖైరతాబాద్ మహాగణపతికి 70 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 70 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చిన ప్రతి భక్తుడికి ప్రసాదం ఇచ్చేలా చర్యలు సుకుంటామని ఆయన తెలిపారు.

## నేడు రాష్ట్రానికి కేంద్రమంత్రులు రాక

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ నెల 19 న రాష్ట్రానికి రానున్నారు. కేంద్రమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి రాష్ట్రానికి వస్తుండటంతో వారికి స్వాగతం పలికేందుకు భారతీయ జనతా పార్టీ భారీగా ఏర్పాట్లు చేస్తుంది. భారీ ర్యాలీతో పాటు బీజేపీ పార్టీ ఆఫీస్ దగ్గర సభ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం బేగంపేట ఎయిర్ పోర్టులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి బీజేపీ శ్రేణులు భారీగా స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. ఆ తర్వాత సన్మాన సభలో పాల్గొంటారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు దర్శించుకోనున్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయి

**బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**



**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్రంలో 8 నెలలుగా శాంతిభద్రతలు దిగజారాయని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ జిల్లాలో చిన్నారిపై జరిగిన లైంగికదాడి ఘటన సభ్య సమాజానికి తలవంపులు తెచ్చేలా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒకచోట హత్యలు, లైంగికదాడులు జరుగున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ఈ ఘటనలపై సమీక్షించే తీరిక సీఎం రేవంత్ రెడ్డికి లేదా అని ఆయన ప్రశ్నించారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడారు సుల్తానాబాద్ ఘటనలో బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఘటన స్థలానికి మంత్రులను పంపి చేతులు దులుపుకోవడం కాదని, నిందితులకు కఠిన శిక్ష వేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇంటి తగాదాల వల్ల రాష్ట్రానికి హోంమంత్రి, విద్యాశాఖ మంత్రిని నియమించడం లేదని ఆయన ఆరోపించారు. హెంమంత్రిని నియమిస్తే పెద్దపల్లి లాంటి ఘటనలపై కనీసం చర్యలు అయినా తీసుకునేవారని ఆయన అభిప్రాయపడ్డారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**జిల్లా సంక్షేమ అధికారి బి.వాణిశ్రీ**

**ఘనంగా 12వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణ అవగాహన దినోత్సవం**



**తెలంగాణ ప్రభ (కోరుట్ల):** వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జిల్లా సంక్షేమ అధికారి బి.వాణిశ్రీ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో 12 వ ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణకు అవగాహన దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ చట్టం, పిలుపు మాస పత్రికలను జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ఆవిష్కరించారు.16 మంది విశిష్ట వయోవృద్ధులను, ఆరుగురు ఉత్తమ కూతుర్లను,ఆరుగురు ఉత్తమ కుమారులను సన్మానించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల కోసం భవన నిర్మాణం చేస్తున్నట్లు ఆమె చెప్పారు.డివిజన్ ట్రిబ్యునల్ చైర్మన్,ఆర్డీవో పి.మధు సూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే 3 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే వీలుందన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల చట్టంపై అవగాహన సదస్సులు,కౌన్సిలింగ్ లు నిర్వహిస్తుండడంను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వయోధికుల కోసం జిల్లా ,డివిజన్ ,మండల కేంద్రాల్లో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో వయోధికుల కేసుల పరిష్కారంలో ఆర్డీవోలు మధుసూదన్,ఆనంద్ కుమార్ ,శ్రీనివాస్ లు రాష్ట్రంలో నెంబర్.వన్ గా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.హన్మంత రెడ్డి,కోశాధికారి వెలముల ప్రకాష్ రావుఉపాధ్యక్షుడు ఎండీ.యాకూబ్, సఖి కౌన్సిలర్ శారద,ఐసిఐస్ బ్యాంకు మేనేజర్ ఆలేఖ్య, సీనియర్ జర్నలిస్టు మహేష్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏ సీ అధ్యక్షుడు దోనూరి భూమా చారి,వివిధ సంఘాల ప్రతినిధులు రాజ్ గోపాల్ చారి,సింగం గంగాధర్, నలువాల హన్మాండ్లు, రామ్ చంద్రం, సింగం భాస్కర్ పాల్గొన్నారు.





### ఘనంగా మాజీ ఎమ్మెల్యే

# కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ కొలను హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్):** మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం గాజుల రామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభిమానులు, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘనంగా జరిగాయి. గాజుల రామారం లోని శ్రీ చిత్తారమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి పెద్ద ఎత్తున కుత్బుల్లాపూర్ నియోజక వర్గ నలుమూలల నుండి గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని, తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద అభిమానంతో ఇక్కడికి వచ్చి తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు మీ ప్రేమ అభిమానాలు నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని అన్నారు. ఎన్ని జన్మలైనా మీ అభిమానం మరువలేనిదని అన్నారు. జననేత శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చౌద శ్రీనివాసరావు ప్రత్యేకంగా రూపొందించిన డైరీ ని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , కేకే ఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోకుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,రంగారెడ్డి నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు మోతె శ్రీనివాస్, గరిక శేఖర్ ముదిరాజ్ ,ఏర్వ వెంకట్, రమేష్, మంజల్కర్ తదితరులు పాల్గొన్నారు.



ముస్లింలతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద..



ముస్లింలతో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

# భక్తిశ్రద్ధలతో బక్రీద్

**రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు జరిగాయి. సోమవారం ఈద్గాలు, దర్గాలు ముస్లిం సోదరులతో సందడిగా మారాయి. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు ప్రాంతాల్లో స్థానిక నేతలు ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. ప్రార్థన అనంతరం వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పరం ఆలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హైదరాబాద్ పాతబస్తీ మీరాలం ఈద్గా, హాకీగ్రౌండ్ , మాసబ్ ట్యాంక్, లంగర్ హౌస్ ప్రాంతాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు రోడ్డులోని ఈద్గా వద్ద రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో జరిగిన బక్రీద్ ప్రార్థనల్లో ఎంపీ సురేశ్ షెట్కార్ పాల్గొన్నారు. మాజీ మంత్రి చంద్రశేఖర్‌తో కలిసి ఈద్గా మైదానానికి వెళ్లిన ఎంపీ షెట్కార్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం ప్రజా ప్రతినిధులు, నాయకులను ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు చెప్పారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ అందరి ఇళ్లలో సంతోషాలు నింపాలని ఎంపీ ఆకాంక్షించారు. కరీంనగర్‌లోని సాలెహన్ నగర్ ఈద్గా వద్ద బక్రీద్ సందర్భంగా ప్రార్థనలు చేశారు. మత పెద్ద బక్రీద్ విశిష్టతను వివరించారు. జగిత్యాల జిల్లాలో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**త్యాగాలకు ప్రతీక బక్రీద్ :**
**ఎమ్మెల్యే కేపీ.వివేకానంద**

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్):** ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద బక్రీద్ పండుగలో పాల్గొని ముస్లిం లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అల్లాకు తన కొడుకును బలిచ్చేందుకు ఒక తండ్రి సన్నద్ధమవగా, వారి త్యాగాలకు మెచ్చిన అల్లా కొడుకుకు బదులుగా ఒక బక్రీని బలివ్వమని తెలుపగా నాటి నుంచి బక్రీద్ పండుగ ప్రారంభమైందన్నారు. ముస్లిం సోదరులు అత్యంత ఆనందోత్సవాల మధ్య తమను తాము అల్లాకు సమర్పించుకుంటూ పేదవారికి సహాయం చేస్తూ నిర్వహించుకునే పండుగలలో ఒకటి బక్రీద్ అని ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా బక్రీద్ పండగ.**

**తెలంగాణ ప్రభ కోటగిరి:** కోటగిరి ఉమ్మడి మండలంలోని బక్రీద్ పండగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. మైనార్టీ లు నూతన వస్త్రాలను ధరించి ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వారు ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని ఆప్యాయంగా మాట్లాడుకుంటూ బక్రీద్ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు పండగ సందర్భంగా బక్రీద్ పండగ విశిష్టతను సోదరులకు తెలిపారు. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ పండగ సందర్భంగా ఉమ్మడి మండలాల నాయకులకు, ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

**శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల):** పవిత్ర బక్రీద్ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కౌన్సిలర్లు సంఘ లింగం, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, నాయకులు ఎంబేరి సత్యనారాయణ, ఖయ్యుమ్, రిజ్వాన్, రియాజ్, ఏ ఆర్ అక్బర్, సైఫుద్దీన్, పసుల కృష్ణ ప్రసాద్, బన్న రాజేష్, మేదరి లక్ష్మణ్, జాగిలం భాస్కర్, ముక్కెర రాజేష్, సదుల వెంకటస్వామి, ఎడ్ల రమేష్, చిట్యాల లక్ష్మీనారాయణ, చిట్యాల అశోక్, రసూల్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తెలంగాణ ప్రభ, తంగళ్ళపల్లి :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం తంగళ్ళపల్లి మండలం పద్మ నగర్ లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కు చెందిన మామిడాల శేఖర్ (55) చేనేత కార్మికుడు ఆదివారం పనిమీద తన బైక్ పై బయటకు వెళ్ళాడు. ఈ క్రమంలో తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ చివారులో బైక్ అదుపుతప్పి లొందలో పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడికి భార్య లలిత, కుమారుడు గణేష్, కూతురు పూజిత ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

## గండి హనుమాన్ ఆలయంలోశ్రీరాముని
## విగ్రహ మూడవ వార్షికోత్సవం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల):** కోరుట్ల నియోజకవర్గం మెటుపల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామ సమీపంలో గల గండి హనుమాన్ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సొంత నిధులతో నిర్మించిన 56 అడుగుల ఎత్తైన కోదండ రాముని విగ్రహ మూడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజనమ్మ దంపతులు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్, జెడ్పీటీసీలు,ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న దృశ్యం





## నీట్ పై
## న్యాయవిచారణ చేయాలి

**బాధ్యులను కఠినంగా శిక్షించాలి**

**ఈనెల 20న ధర్నాలు**

**సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్:** నీట్ ప్రవేశ పరీక్ష లో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ డిమాండ్ చేస్తూ ఈనెల 20న తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్షలలో జరిగిన అవకతవకల మీద న్యాయ విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. తెలుగు రాష్ట్రాలనుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. న్యాయ విచారణకు ఆదేశించాలని, విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామన్నారు. మోడీ నాయకత్వంలో బీజేపీ/ఎన్డీయే పాలనలో ఉన్నత చదువుల కోసం నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షలలో అవకతవకలు, లీకేజీలు సర్వసాధారణంగా మారిపోయిందని ఆయన మండిపడ్డారు.



మచ్చ కవితను సన్మానిస్తున్న దృశ్యం

## మచ్చ కవితకు
## చిరు సన్మానం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల):** కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత మహిళల సమస్య ల పరిష్కారాలకు కృషి చేస్తున్నందుకు పట్టణ కిస్మత్ బీడీ అధినేత కూతురు కాంగ్రెస్ నాయకురాలు చింత రూపాలత-అశోక్ తమ ఇంట్లో మర్యాదపూర్వకంగా మచ్చ కవితను కలిసి చిరు సన్మానం చేశారు. అనంతరం చింత రూపాలత మాట్లాడుతూ పట్టణంలో ఎంతోమంది మహిళలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, అలాంటి మహిళల సమస్యలను పట్టించుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఆమె కోరారు. పట్టణంలో మహిళలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ఉన్నానని ముందుకు వచ్చి వారి ఆపదలో పాలుపంచుకోవాలని మచ్చ కవితను ఆమె కోరారు.